ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 15.03.2024 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఈరోజు వంద రోజుల పాలన పూర్తి చేసుకుంది.
2. ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ సిబ్బంది ఈరోజు భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ కె కవిత నివాసం పై దాడులు నిర్వహించారు
3. రాష్ట్రంలో లో క్ స భ ఎన్నికలకు తమ పార్టీ పూర్తిగా సన్నద్ధంగా ఉందని కేంద్ర పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి తెలంగాణ బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఈరోజు చెప్పారు
4. హైదరాబాద్ సమీపంలో జరుగుతున్న భూగోళిక మహోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ సాయంత్రం పాల్గొన్నారు.

**CONGRESS:**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఈరోజు వం ద రోజుల పాలన పూర్తి చేసుకుంది . ఎన్నికలకు ముందు చేసిన ఐదు వాగ్దానాలను నెరవేర్చాలని ప్రభుత్వం నుంచి ప్రజలు ప్రధానంగా ఆశించరు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, మహాలక్ష్మి పథకాన్ని, అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోపే ప్రభుత్వం అమలు చేసింది. గత మూడు నెలల్లో 23 కోట్ల జీరో టికెట్లు మంజూరు చేసినట్లు తెలుస్తోంది. వాగ్దానం ప్రకారం ఆరోగ్యశ్రీ కింద ఉచిత వైద్య చికిత్సను ఐదు లక్షల రూపాయల నుంచి పది లక్షల రూపాయలకు రెండు రోజుల్లోనే పూర్తి చేస్తారు . 500 రూపాయలకు అర్హులైన కుటుంబాలకు గ్యాస్ సిలిండర్ల పంపిణీ అనేది మరొక గ్యారెంటీ కాగా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వాగ్దానం కూడా అమల్లోకి వచ్చింది. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కింద ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించే అతి బృహత్ పథకాన్ని

ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రాచలం నుంచి ప్రారంభించారు . మూడు నెలల్లోపు 29 వేల 384 ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసామని ఉద్యోగాలు పొందిన వారిలో 47 శాతం మంది మహిళలని ప్రభుత్వం అంటుంది . వంద రోజుల పాలనలో కాలేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవకతవకల ఆరోపణలపై విచారణ జరగడం భద్రాద్రి, యాదాద్రి విద్యుత్, కర్మగారాలు విద్యుత్ కొనుగోలు ఒప్పందాల్లో అవకతవకలపై కూడా దర్యాప్తు ప్రారంభించడం ప్రభుత్వం సాధించిన విజయాల్లో ఉన్నాయి . మహిళలకు మహాలక్ష్మి పథకం కింద నగదు బదిలీ , రైతు బంధు పూర్తిస్థాయి బదిలీ ఇంకా పెండింగ్లో ఉన్నాయి.

SDP

**KAVITHA-RAIDS:**

ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ సిబ్బంది ఈరోజు భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ కె కవిత నివాసం పై దాడులు నిర్వహించారు . హైదరాబాద్లోని బంజారాహిల్స్ లో ఉన్న ఆమె నివాసంపై ఈరోజు జరిపిన దాడి ఢిల్లీ ఎక్సైజ్ విధానం కుంభకోణం కేసుకి సంబంధించిందని అధికార వర్గాలకు తెలియజేశారు. ప్రస్తుతం తనిఖీ కొనసాగుతోందని ఈడి అధికారులు కవితకు ఆమె అనుచరులకు చెందిన రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారని తెలుస్తోంది . ఈ కేసుకి సంబంధించి నగరంలో అనేక ఇతర ప్రదేశాల్లో కూడా ఈరోజు సోదాలు నిర్వహిస్తున్నారు. ఆదాయం పన్ను శాఖ అధికారులు కూడా ఈ సోదాల్లో పాల్గొన్నారు. ఇదిలా ఉండగా ఢిల్లీ ఎక్సైజ్ విధానాల్లో అవకతవకలకు సంబంధించి ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ తనకు జారీ చేసిన సమన్లను సవాల్ చేస్తూ కవిత దాఖలు చేసిన పిటిషన్ పై విచారణను సుప్రీంకోర్టు ఈనెల 19వ తేదీకి వాయిదా వేసింది పార్లమెంట్ ఎన్నికలు త్వరలో జరగనున్న నేపథ్యంలో దర్యాప్తును వాయిదా వేయాలని తనకు కేసుకు సంబంధించి దర్యాప్తు జరుపుతున్న సిబిఐ ను కవిత కోరారు. ఇదిలా ఉండగా , కవితను అరెస్ట్ చేయవచ్చునని వార్తలు రావడంతో భారత జాగృతి సమితి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఆమె నివాసం వద్దకు చెరీ ధర్నాకి దిగారు.

**SHANKAR**

**KISHAN:**

రాష్ట్రంలో లోక్సభ ఎన్నికలకు తమ పార్టీ పూర్తిగా సన్నద్ధంగా ఉందని కేంద్ర పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి తెలంగాణ బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఈరోజు చెప్పారు. హైదరాబాదులో ఓపెన్ జిమ్ ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ కిషన్ రెడ్డి రానున్న ఎన్నికలు ఒక ధర్మ యుద్ధం మాదిరిగా జరుగుతాయని చెప్పారు. రానున్న ఐదేళ్లలో మరింత అంకితభావం సేవ భావంతో తాము ప్రజలకు సేవ చేస్తామని అంటూ కిషన్ రెడ్డి పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎన్నికలకు సన్నద్ధంగా ఉందని చెప్పారు. దేశవ్యాప్తంగా ప్రజలు నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరిచేందుకు సిద్ధంగా ఉన్నారని ఎన్డీఏ కూటమి 400 స్థానాలు గెలుచుకోవాలని యోజనలో ఉందని కిషన్ ఇది చెప్పారు.

పిఎస్

**ECI SCHEDULE:** లోక్ సభ ఎన్నికల తేదీలను భారత ఎన్నికల కమిషన్ రేపు ప్రకటిస్తుంది. న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్లో రేపు మధ్యాహ్నం ఈ ప్రకటన చేస్తారు. లోక్సభ ఎన్నికలతో పాటు కొన్ని రాష్ట్రాల్లో శాసనసభ ఎన్నికల తేదీలను కూడా కమిషన్ ప్రకటించనుంది. ప్రస్తుత లోక్సభ పదవీకాలం ఈ ఏడాది జూన్ 16వ తేదీన ముగుస్తుంది. ఈసారి ఏప్రిల్, మే నెలలో అనేక దశలుగా పోలింగ్ నిర్వహిస్తారని భావిస్తున్నారు.

ఎన్.సి.డి

**EC-CHARGE**:

కొత్తగా నియమితులైన ఇద్దరు ఎలక్షన్ కమిషనర్లు ఈరోజు పదవి బాధ్యతలు చేపట్టారు. జ్ఞానేశ్ కుమార్, సుఖ బీర్ సింగ్ సంతు ఈరోజు ప్రమాణస్వీకారం చేసినట్లు ఎన్నికల సంఘం ఒక ప్రకటనలో తెలియజేసింది. కొత్తగా ఎన్నికైన ఇద్దరు కమిషనర్లకు ఎన్నికల ప్రధాన కమిషనర్ రాజీవ్ కుమార్ ఢిల్లీలోని నిర్వచనం సదాన్లో స్వాగతం పలికారు. రానున్న 12 వారాల పాటు దేశవ్యాప్తంగా ఉధృతంగా ఎన్నికల కార్యకలాపాలు జరగనున్న నేపథ్యంలో కొత్త ఎన్నికల

కమిషనర్ల నియామకం జరిగింది.  ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన గల ఎంపిక సంఘం నిన్న కొత్తగా ఇద్దరు ఎన్నికల కమిషనర్లను నియమించింది.

ఎన్.ఎస్,డి

**VP-PB:**

ప్రసార భారతి చైర్మన్ ఇతర సభ్యుల ఎంపిక కమిటీ సమావేశానికి ఉప        రాష్ట్రపతి ఈరోజు అధ్యక్షత వహించారు. న్యూఢిల్లీలోని ఉపరాష్ట్రపతి నివాస్ భవనంలో ఈ సమావేశం జరిగింది. ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చైర్పర్సన్ జస్టిస్ రంజనా ప్రకాష్ దేశాయ్ సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ కార్యదర్శి సంజయ్ జాజు సమావేశంలో పాల్గొన్నారు.

ఎన్.ఎస్,డి

**BREAK CORPORATIONS:**

వివిధ వర్గాల వారి సంక్షేమం కోసం     16 కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తానని ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం కొత్త కార్పొరేషన్ ఏర్పాటుకు ఉత్తర్వులు జారీ చేస్తుంది. ఈ కార్పొరేషన్ల ఏర్పాటుకు అంతకుముందు మంత్రి వర్గం ఆమోదం తెలియజేస్తుంది. తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ సహకార సంఘాల కార్పొరేషన్ లిమిటెడ్ యాదవ కురుమ సహకార సంఘాల కార్పొరేషన్ లిమిటెడ్ ఆర్థికంగా వెనుకబడిన తరగతుల ప్రత్యేక సంక్షేమ బోర్డు గంగపుత్ర సహకార సంఘాల కార్పొరేషన్ లిమిటెడ్ మేరా సహకార సంఘాల కార్పొరేషన్ లిమిటెడ్ లింగాయత్ సహకార సంఘాల కార్పొరేషన్ లిమిటెడ్ పెరిక పురగిరి క్షత్రియ సహకార సంఘాల కార్పొరేషన్ పద్మశాలి సహకార సంఘాల కార్పొరేషన్ నెలకొల్పేందుకు వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

పిఎన్

**KCR:**

The Bahujan Samaj Party (BSP) will contest the upcoming Lok Sabha elections from the లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో BRS- BSP పొత్తులో భాగంగా రెండు స్థానాలను BSP కి కేటాయించాలని BRS నిర్ణయించింది. అందులో భాగంగా , రెండు పార్టీల చర్చల అనంతరం, నాగర్ కర్నూల్ , హైదరాబాద్ పార్లమెంటు స్థానాలను BSPకి కేటాయిస్తున్నట్టు BRS అధినేత చంద్రశేఖర్ రావు ప్రకటించారు. నాగర్ కర్నూలు లోక్ సభ స్థానంలో BRS-BSP ఉమ్మడి అభ్యర్థిగా రాష్ట్ర BSP అధ్యక్షుడు R S ప్రవీణ్ కుమార్ అభ్యర్థిత్వాన్ని బలపరుస్తున్నట్లు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి చెప్పారు.
మిడ్ డే

**PREZ- MAHOTSAV:**

హైదరాబాద్ సమీపంలోని చేగూరు వద్ద ఉన్న కాన్హా శాంతి వనంలో భౌగోళిక మహోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ సాయంత్రం పాల్గొన్నారు. నిన్న ప్రారంభమైన నాలుగు రోజుల ఈ ఆధ్యాత్మిక సదస్సు ఆదివారం వరకు కొనసాగుతుంది. హైదరాబాద్ శివార్లలో ఉన్న హార్ట్ ఫుల్‌నెస్ ప్రధాన కార్యాలయమైన కన్హ శాంతి వనంలో నిన్న ప్రారంభమైన నాలుగు రోజుల ఈ ఆధ్యాత్మిక సమ్మేళనం ఆదివారం వరకు కొనసాగుతుంది. ఈ కార్యక్రమం ఆధ్యాత్మిక నాయకులను ఒకే వేదికపైకి తీసుకువస్తోంది. కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ , శ్రీ రామ్ చంద్ర మిషన్ ఇతరుల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. దేశ, విదేశాల 300 మందికి పైగా ఆధ్యాత్మిక గురువులు మతం , ఆధ్యాత్మికత మానవాళికి ఎలా సహాయపడుతుందనే దాని గురించి వివిధ అంశాలపై చర్చిస్తున్నారు. ఈ కార్యక్రమానికి దాదాపు లక్ష మంది హాజరౌతున్నారని అంచనా.
ఎన్.ఎస్.డి

**VP-VISIT**:

ఉపరాష్ట్రపతి జగదీప ధనకడ్ రెండు రోజుల  పాటు హైదరాబాదులో పర్యటించనున్నారు , రేపు ధన్కడ్ కన్హా శాంతి వనంలో జరుగుతున్న అంతర్జాతీయ ఆధ్యాత్మిక మహోత్సవం ముగింపు కార్యక్రమంలో పాల్గొంటారు.

ఎన్.ఎస్.డి

**ARREST:**

పటాన్ చెరు బీఆర్ ఎస్ ఎమ్మెల్యే   గూడెం మహిపాల్ రెడ్డి సోదరుడు గూడెం మధుసూదన్ రెడ్డిని పటాన్ చెరు పోలీసులు ఈరోజు తెల్లవారుజామున అదుపులోకి తీసుకున్నారు. మధుసూదన్ రెడ్డి 2011-12 లో పటాన్ చెరు మండలంలోని లక్డారం గ్రామ సమీపంలో క్వారీ లీజుకు తీసుకొని నడుపుతున్నారు. అయితే    ,  సంతోష్ సాండ్ అండ్ గ్రానైట్స్ పేరుతో నిబంధనలకు విరుద్ధంగా గ్రానైట్ తవ్వకాలు చేపట్టారని పటాన్ చెరు తహసిల్దార్ ఫిర్యాదు చేశారు. దాంతో గూడెం మధుసూదన్ రెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

పిటిసి, సంగారెడ్డి

PRABHAKAR:

తెలంగాణలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాను అన్ని రంగాల్లో ఎమ్మెల్యేల సహకారంతో అగ్రభాగాన నిలుపుతామని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లా కొత్తపల్లిలో  150 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టనున్న ప్రభుత్వ మెడికల్ కాలేజీ నూతన భవన నిర్మాణానికి మంత్రి పొన్నం ప్రభాకర్ మానకొండూర్  , చొప్పదండి ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, జడ్పీ చైర్ పర్సన్ కనుమల్ల విజయ, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తో కలిసి శంకుస్థాపన చేశారు.

పిటిసి, కరీంనగర్

KOMATIREDDY:

రాష్ట్ర వ్యాప్తంగా ఐదేళ్లలో లక్ష కోట్లతో మహిళా సంఘాలను కోటీశ్వరులుగా చేయాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని రోడ్లు , భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గంలోని బ్రాహ్మణ వెల్లెముల గ్రామంలో సుమారు 67 కోట్ల రూపాయల విలువ చేసే ఆర్ అండ్ బి రహదారుల పనులకు స్థానిక శాసన సభ్యులు వేముల వీరేశంతో కలిసి శంకుస్థాపన చేశారు.

పిటిసి, నల్గొండ

SEETAKKA:

సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ఉట్నూర్ ఆద్వర్యంలో ఉట్నూర్ గిరిజన భవన్ లో ఏర్పాటు చేసిన గిరిజన క్యాంటీన్ ను రాష్ట్ర పంచాయితీ రాజ్ , మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఇంఛార్జి మంత్రి సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ స్థానిక గిరిజన భవన్ లో గిరిజన క్యాంటీన్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ప్లేట్ మీల్స్ 5 రూపాయలు, మధ్యాహ్నం 12.00 గంటల నుండి 2.00 గంటల వరకు ఉంటుందని అన్నారు. క్యాంటీన్ ఏర్పాటు చేయడంతో నలుగురు కొలాం గిరిజనులకు ఉపాధి లభించిందన్నారు.

పిటిసి, ఆదిలాబాద్

GURUKULA:

గురుకుల బోర్డు ద్వారా జరిగిన నియామాకాలు వంద శాతం పారదర్శకంగా, నిబద్ధతతో జరిగాయని, ఈ విషయంలో వివిధ మాధ్యమాలలో వస్తున్న వార్తలు అభ్యర్థులను తప్పు ద్రోవ పట్టించే విధంగా ఉన్నాయని TREIRB ఛైర్మన్ ఆయేషా మసరత్ ఖానం వెల్లడించారు. అవకతవకలకు తావు లేకుండా పారదర్శకంగా డి ఎల్ మరియు జే ఎల్ ఫలితాలను ఇవ్వటం జరిగిందని అన్నారు.